మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## అతిరుద్ర మహాయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,జులై 08 ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి శనివారం నిర్వహించిన శత చంఢీ,సౌర,లక్ష్మీ సుదర్శన సహిత, అతిరుద్ర మహాయాగంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే మంగళవాయి ఘోషతో నిర్వహించిన విదస్వస్తి సామవేదం పారాయణతో సామూహిక రుద్ర హోమంలో కూడ ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆల ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## చెన్నకేశవ స్వామి ఆలయాభివృద్ధికి సహకరిస్తా...

**- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, జూలై 08 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని టంగాపూర్ కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి పునర్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టంగాపూర్ చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ కుల సంఘం సభ్యులతో కలిసి దేవాలయ నిర్మాణం, ఫంక్షన్‌హాల్, కమిటీ హాల్ తదితర పనులపై సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణం, నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణం, కమిటీ హాల్ భవన నిర్మాణం, అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాలను నిర్మించుకునేందుకు సహకరిస్తానన్నారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, నాయకులు తదితరులు ఉన్నారు.



## స్వీపర్లను మోసం చేసిన బీఆర్ఎస్..

**- మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 8, ప్రభాతవార్త :** స్వీపర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణమండలం వద్ద తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. దశాబ్దాల కాలంగా స్కూళ్లలో స్వీపర్లుగా పని చేస్తున్నా వారికి రూ.1650 వేతం ఇవ్వడం సిగ్గుచేటన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా స్వీపర్ల బతుకులు మారలేదన్నారు. స్వీపర్లను బీఆర్ఎస్ మోసం చేసిందని, వారికి కనీస జీతం రూ.27వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ అందజేయాలని, ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు.



## జిల్లాలో శాంతిభద్రతలు ప్రశాంతం...

**- సీఐ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎస్పీ మనోహర్**

**వెల్దండ,జూలై 8 ప్రభాతవార్త:** జిల్లాలో శాంతిభద్రతలు ప్రశాంతమని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ అన్నారు. మండల కేంద్రంలోని సీఐ కార్యాలయాన్ని శనివారం ఎస్పీ మనోహర్ సందర్శించారు. సీఐ కార్యాలయంలో పెండింగ్ కేసుల వివరాలు, నేరాల నమోదు, దర్యాప్తు, పోలీసుల పనితీరును పరిశీలించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మనోహర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్స్ బైండోవర్, నాటుసారా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని, జాతీయ రహదారిపై 80 కిలో మీటర్ల స్పీడ్ వేగం పెంచకుండా వాహనాలు నడిచేలా చూసుకోవాలన్నారు. స్పీడ్ గన్‌లు ఏర్పాటు చేసి వేగనియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, వెల్దండ సీఐ రామకృష్ణ, ఎస్ఐలు శ్రీనివాస్, రవి, కురుమూర్తి, తదితరులు ఉన్నారు.



## మల్టీపర్పస్ విధానంతో శ్రమదోపిడీ..

**- సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 8, ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా జడ్చర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీ పర్పస్ విధానం పేరుతో ప్రభు త్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందన్నారు. కార్మికులు పని చేస్తేనే సర్పంచులు, సెక్రట రీలు అవార్డులు అందుకుంటున్నారని పేర్కొన్నారు. విధులో సిబ్బంది ప్రాణాలు కోల్పోతే నష్ట పరిహారం కింద ప్రభుత్వం రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం పంచాయతీ కార్మికుల కనీస జీతాలు రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలి డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఏఐటీయూసి జిల్లాఅధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడారు. కృష్ణ, రామచంద్ర య్య, కృష్ణయ్య, మాసయ్య, జంగయ్య, వెంకటయ్య, లక్ష్మమ్మ, అలివేలు, రాములమ్మ పాల్గొన్నారు.



## 15 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ రద్దు చేయాలి

**మక్తల్,జులై 08 ప్రభాతవార్త :** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని జరుగుతున్న నిరవధిక రిలే ధర్నాలు ప్రారంభమై శనివారానికి 8వ రోజుకు చేరుకుంది. శనివారం నిరవధిక సమ్మెకు ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎక్లాస్‌పూర్ రైతు మండలి నాయకులు బండారి మల్లేష్ అధ్యక్షత వహించారు. చిత్తనూరు మహిళా మండలి నాయకురాలు వెంకటేశ్వరమ్మ, ఇర్ఫాన్ పటేల్,ఎక్లాస్‌పూర్ నుండి హనుమంతు, బి. వెంకటయ్య, బి.తిరుపతయ్య, రామచంద్రయ్య,మధు, కురుమూర్తి, కొండయ్య, పర్దీపురం నర్సప్ప, ఉసేన్, విషునవర్ధన్, ఖదీర్, నరెందర్, డి. మహేష్, డి. సాయప్ప, లంకాల ఆశప్ప, లింగమయ్య తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మయ్య మాట్లాడుతూ 15 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఏర్పాటు చేశారన్నారు. ఇది చట్ట వ్యతిరేకం. దీనిని వెంటనే రద్దు చేయాలన్నారు. చిత్తనూరు, జిన్నారం, ఎక్లాస్పూర్ గ్రామాలకు కూతవేటు దూరంలో థర్మల్ విద్యుత్ కోసం 220 క్వింటాళ్ల బొగ్గును మండించడం వల్ల పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి, పొగ, అధిక ఉష్ణోగ్రత వెలువడడం వల్ల ఆ గ్రామాల ప్రజలు అక్కడ నివసించే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇథనాల్ పరిశ్రమకు అనుబంధంగా 30 రకాల హానిహారక కెమికల్స్‌ను ఉత్పత్తి చేయడానికి కుట్ర పన్నుతున్నారని దీనిని ఛేదించాల్సిన అవసరం ఉందన్నారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు నిరవధిక రిలే ధర్నాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



## సీపీఎస్ రద్దు చేయాలి..

**- మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన సీపీఎస్ నాయకులు**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూలై 8, ప్రభాతవార్త :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా బృందం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి బొకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. వివిధ రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు అవుతున్న తరుణంలో తెలంగాణలో కూడా రద్దు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేశ్, జిల్లా బాధ్యులు వెంకటయ్య, ఖాదర్, కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, గోపాల్, యాదగిరి పాల్గొన్నారు.



మంత్రికి బొకే అందజేస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా బృందం

# నెలాఖరుకు సస్పెన్షన్ బిడ్జ్ ప్రారంభం..!

**శిల్పారామంలో అతిపెద్ద జాయింట్ వీల్, థీమ్ పార్కు ఏర్పాటు**

**మహబూబ్‌నగర్ పట్టణాన్ని అత్యంత సుందర పర్యాటక నగరంగా తీర్చిదిద్దుతాం**

**హైదరాబాద్‌తో పాటు, అంతర్జాతీయ స్థాయిలో పనులు**

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 08 ప్రభాతవార్త :** మిని ట్యాంక్ బండ్‌లో చేపట్టిన సస్పెన్షన్ బ్రిడ్జిని ఈ నెలాఖరు నాటికి సస్పెన్షన్ బ్రిడ్జిని ఈ నెలాఖరు నాటికి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన రాష్ట్ర పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్,సస్పెన్షన్ బ్రిడ్జి కన్సల్టెంట్ పతంజలి భరద్వాజ, మున్సిపల్ చైర్మన్ కెసి నరసింహులు, పర్యాటక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సస్పెన్షన్ బ్రిడ్జి పనులను తనిఖీ చేశారు. దాదాపుగా సస్పెన్షన్ బ్రిడ్జి పనులన్ని పూర్తయ్యాయని, ఈ నెలాఖరు నాటికి సస్పెన్షన్ బ్రిడ్జిని ప్రారంభిస్తామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున పర్యాటక పనులను చేపట్టడం జరిగిందని, శిల్పారామంలో అతిపెద్ద జాయింట్ వీల్, థీమ్‌పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల వారం రోజుల తన దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తిలకించిన పర్యాటక సౌకర్యాలను శిల్పారామం, ట్యాంక్ బండ్‌లో ఇంకా అధునాతన పద్ధతిలో కల్పించనున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, పనులన్ని పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఇందులో పాలు పంచుకోవాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని తెలిపారు.





బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఐలాండ్ గ్లోగోర్డెన్ పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాని, సస్పెన్షన్ బ్రిడ్జికి రోప్‌ను దక్షిణ కొరియా నుండి తీసుకురావడం జరిగిందని, అలాగే దక్షిణ కొరియాలోని చిల్డ్రన్స్ పార్కు తరహా శిల్పారామంలో అభివృద్ధి చేస్తున్నామని, శిల్పారామంలో అభివృద్ధి చేస్తున్నామని, శిల్పారామంలో పర్యాటకులను ఆకర్షించే విధంగా వార్ మెమోరియల్, చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్బంగా మంత్రి శిల్పారామం రక్షణ గోడ వెంట ఏర్పాటు చేయనున్న వార్ మెమోరియల్, జాయింట్‌వీల్, చిన్నపిల్లల అమ్యూజ్మెంట్ పార్కు, ఇతర సౌకర్యాలపై రూపొందించిన త్రీడి సిడిని తిలకించారు. శిల్పారామాన్ని పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామని,చేతివృత్తులు, కేఫటేరియ, ఫుడ్ కోర్టులు, వీటన్నింటితోపాటు, చిన్న పిల్లలతో పాటు, పెద్దవారికి వినోదం కలిగించే విధంగా ఏర్పాటు చేసామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇటీవలే దక్షిణ కొరియాలో పర్యటించడం జరిగిందని, కరీంనగర్, మానేరు రివర్ ఫ్రంట్, కొండ పోచమ్మ సాగర్ తదితర ప్రాంతాలలో దక్షిణ కొరియా తరహా పర్యాటక అభివృద్ధిని చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లో ఇండోర్ స్టేడియం కూడా పూర్తయినందున త్వరలోనే జాతీయస్థాయి క్రీడలను ఏర్పాటు చేస్తామని, ఇదివరకే కెసిఆర్ పార్కులో జంగిల్ సఫారీ ఏర్పాటు చేశామని, ఇక్కడే చదువుకున్న యువతకు ఇక్కడే ఉపాధి కల్పించి ఇక్కడే బతుకు దెరువు కల్పించే విధంగా ఐటి పార్కు ఏర్పాటు చేశామని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా నిర్మాణంలో ఉందని, మహబూబ్‌నగర్‌కు ఎట్టి పరిస్థితుల్లో వెనకటి కష్టాలు రాకూడన్నది తమ అభిమతమని, అందువలన ప్రజలందరు ఐకమత్యంగా ఉండి పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఎండి మనోహర్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, చిల్డ్రన్స్ పార్కు కన్సల్టెంట్ భజరంగ్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## జిల్లా కేంద్రంలో రూ.3కోట్లతో సైన్స్ మ్యూజియం ఏర్పాటు...

**- గ్రామీణ పేద విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు కృషి : ఎమ్మెల్యే**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 08 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం రోజు జిల్లా కేంద్రంలో ఒక ఎకరా ప్రభుత్వ స్థలంలో తన సొంత నిధులు రూ. 3కోట్లతో జిల్లా కేంద్రంలో జిల్లా సైన్స్ మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధనరెడ్డిని జిల్లా సైన్స్ ఫోరం సభ్యులు శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మారుమూల గ్రామీణ పేద విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, మరింతగా వస్తాయనే సంకల్పంతోనే సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆలోచన తనకు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఏర్పడ్డ తర్వాత జిల్లా విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో సైన్స్ పోటీల్లో సత్తా చాటుతున్నారని, వారిని మరింత ప్రోత్సహిస్తే శాస్త్ర సాంకేతిక రంగాల్లో జిల్లా విద్యార్థులు రాణిస్తారన్నారు. సైన్స్ ఆవిష్కరణలు విద్యార్థి ఎదుగుదలలో ఎంతగానో ఉపకరిస్తాయని, అందుకే విద్యార్థులకు జిల్లా కేంద్రంలో సైన్స్ మ్యూజియం ఈ నెల చివరి నాటికి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఫోరం సభ్యుల సమక్షంలోని జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నూతన కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అనుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఫిజికల్ సైన్స్‌ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజు, నల్లమల్ల బయో సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, శేఖర్‌గౌడ్, రమేష్, మురళి, సురేష్‌బాబు, జహీర్, సురేష్, బాబు, కిరణ్, శ్రీనివాస్, చాంద్‌పాషా, జగదీశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..!

**ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చేతికందేలా విద్యుత్ తీగలు**

**చిన్నచింతకుంట,జులై 08 ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ తీగలు నేలకు తాకుతూ చెట్ల కొమ్మల గుండా వెళ్లిన విద్యుత్ తీగల వల్ల విద్యుత్‌కు అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండలంలోని ఉంద్యాల గ్రామంలో 2వ వార్డులో రోడ్డు సమీపంలో కంచె లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగలు కిందికి వేలాడుతున్నా విద్యుత్ శాఖ అధికారులు సరి చేయకపోవడం దారుణమన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ షాక్‌కు గురై చనిపోయే ప్రమాదం ఉన్న విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయడం లేదు. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అప్పుడప్పుడు మెరుపులు వస్తున్నాయని ప్రజలకు, పశువుల ప్రాణాలకు ముప్పుపొంచి ఉందని అంతేకాకుండా చేతికందేలా కరెంటు తీగలు ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ప్రమాదం సంభవించినప్పుడు విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకోకుండా నివారణ చర్యలు చేపట్టడం మంచిదని కాలనీవాసులు అంటున్నారు. వర్షాకాలంలో రోడ్డు పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చిన్న పిల్లలకు అందేలా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు బిల్లులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యలను పరిష్కరించడం లేదని వార్డు ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచె ఏర్పాటు చేసి దాని ఎత్తు భాగంలో ఉంచాలని ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## టాస్క్‌ఫోర్స్ దాడులలో 4 లీటర్ల సారా, 15 కేజీల బెల్లం స్పటిక పట్టివేత

**నారాయణపేట ప్రతినిధి,జులై 08 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం వత్తుగుండ్ల తండాలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి గోపాల్ రాథోడ్ తండ్రి పురియ నాయక్ ఇంట్లో 4 లీటర్ల సారా, 15 కేజీల బెల్లం, 3 కేజీల స్పటికను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని తెలిపారు. దామరగిద్ద ఎస్సై శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అక్రమంగా గోపాల్ నాయక్ తన ఇంట్లో సారా తయారు చేసి అమ్ముతున్నందున అతనిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.



బెల్లం, సారా, స్పటిక స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర..

**గద్వాల ప్రతినిధి,జులై 08 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 1,72,000 ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానా న్ని అమలు చేయాలని జులై 16న మన జిల్లా నుండి మొద లయ్యే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను ఆగస్టు 12న ఛలో హైద్రాబాద్ కార్యక్ర మాలను విజయవంతం చేయా లని వివిధ ప్రభుత్వ శాఖలలో ని సీపిఎస్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ఆబ్కారి శాఖ కా ర్యాలయంలో ఎక్సైజ్ సిఐ గోపాల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా. వృషాలిలు జులై 16న ప్రారంభమ య్యే రథయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా సిపిఎస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ మాట్లాడుతూ అభి నహీతో కభి నహీ అనే నినాదంతో జరిగే పాత పెన్షన్ సంకల్ప యాత్రకు జిల్లా లో ఉన్న ప్రతి ఒక్క సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగి పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఇయు జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న, జిల్లా కోశాధికారి వన్నవడ రమేష్, జిల్లా ఉపాధ్య క్షులు పాల్వాయి లక్ష్మినారాయణ, ఎల్లస్వామి,జిల్లా కార్యదర్శులు కొండాపురం ప్రతా ప్, సివిల్ సప్లై శాఖ ఉద్యోగి ప్రదీప్, స్టాఫ్‌నర్సు రాగప్రశాంతి,ఎక్సైజ్ శాఖ ఉద్యో గులు తదితరులు పాల్గొన్నారు.



రథయాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## ప్రతి రికార్డును ఆన్‌లైన్ చేయాలి: మహబూబ్‌నగర్ ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 8, ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌లో ప్రతి రికార్డులను ఆన్‌లైన్ చేయాలని, సీసీటీఎన్ఎస్( క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్కింగ్ సిస్టం) లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఎస్పీ నరసింహ ఆదేశించారు. శనివారం ఎస్సైలు, సీఐలతో గూగుల్‌మీట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రతి డేటాను, రికార్డును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా ప్రతి రికార్డు డిజిటలైజేషన్ అయిఉంటుందన్నారు. ప్రతి నేరస్థుడి సమాచారం అందుబాటులో ఆన్‌లైన్ చేయడంతో ఎక్కడ తనిఖీలు నిర్వహించినా పట్టుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ప్రతి స్టేషన్‌కు ఆన్‌లైన్ డాటా అనుసంధానం ఉండడం వల్ల నేరస్థుల గుర్తింపు కేసుల పరిష్కారానికి చాలా సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీలు మహేశ్, వెంకటరమణారెడ్డి,ఎస్పీసీసీ రాంరెడ్డి,ఇన్‌స్పెక్టర్ బషీర్,ఐటీ ఇన్‌చార్జి రవి పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌కు చేరిన కృష్ణమ్మ పరవళ్ళు..!

**– ప్రాజెక్టులో పెరుగుతున్న నీరు – 8.9 ఫీట్లకు చేరిన నీటిమట్టం**

**దేవరకద్ర,జులై 08 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు శుక్రవారం రాత్రి కృష్ణ జలాలు రావడం ప్రారంభమైంది.దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. జూరాల నుండి ప్రాజెక్టుకు జూరాల నీటి సరఫరాను ఇటీవల ఎమ్మెల్యేలు ఆల వె ంకటేశ్వర్‌రెడ్డి,చిట్టెంరాంమోహన్‌రెడ్డి,జడ్పీ చైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు.దీంతో కృష్ణాజలాలు కోయిల్‌సాగర్‌కు రావడం ప్రార ంభమైంది. దీంతో కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం పెరుగడం ప్రారంభమైంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి 2 మోటర్లద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలిస్తున్నారు. దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 8.9ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 23.6 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.



కోయిల్‌సాగర్ వైపు పరుగులు పెడుతున్న కృష్ణమ్మ

## మూడోరోజు కొనసాగిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

**ఇటిక్యాల,జులై 08 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని హెచ్చరిస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. మండల పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మూడవ రోజు కార్మికులు నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కార్మికులు మాట్లాడుతూ తమను పర్మినెంట్ చేయాలని ప్రత్యేక జిఓ ప్రకారం జీతాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం. విధి నిర్వహణలో మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సహజ మరణం చెందితే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని ఇతర పలు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరవధిక సమ్మెలో మండల గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు, మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పలువురికి ప్రగాఢ సానుభూతి తెలిపిన అలంపూర్ ఎమ్మెల్యే

**అలంపూర్,జులై 08 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మున్సిపాల్టి పైపాడులో క్రిస్టఫర్ (25) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహం వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. రైతుబీమా అగ్రికల్చర్ ఏఓతో చరవాణిలో మాట్లాడి త్వరగా భీమా క్లైమ్ చేయాలని ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహం వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట వడ్డేపల్లి జడ్పీటిసి కాశపోగు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉన్నారు.



## నిరుపేద మైనార్టీ కుటుంబానికి
## ఇల్లు నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండ...

**కల్వకుర్తి, జూలై 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన నిరుపేద మైనార్టీ మౌలానాబీ భర్త 20 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న మౌలానాకు తలకొండపల్లి జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఇల్లు నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. మౌలానకు ఇల్లు నిర్మించి ఇవ్వడంతో ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, బాలకిష్టగౌడ్, రవీంద్ర చారి, మేకల స్వామి, లింగంగౌడ్, వెంకటయ్య, పకృద్ధిన్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు..



**వెల్దండ, జూలై 08 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదల గుడిసెల్లో వెలుగులు నింపిన సూర్యుడని మాజీ సర్పంచ్ రామచంద్రయ్య అన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధా న జాతీయ రహదారిపై రామచంద్ర య్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మో తిలాల్‌నాయక్‌ల ఆధ్వర్యంలో వేర్వే రుగా ఆయన చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో సర్పంచ్‌లు దశరథ్, వరలక్ష్మిపంతులనాయక్, నాయకులు పర్వత్‌రెడ్డి, లాలునాయక్, గన్యనాయక్, జయరాంనాయక్, మణిపాల్ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండ... సీఎం రిలీఫ్ ఫండ్..

**వెల్దండ, జూలై 08 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన శిల్పకు మంజూరైన రూ.50 వేల చెక్కును ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాదూరాం, వెంకటయ్య, తానేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 08, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాయన్నారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధిచేకూరిందన్నారు. వైఎస్సార్ సేవలు మరువలేనివని, ఆయనను ప్రజలు ఇప్పటికి గుండెల్లో పెట్టిపూజిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలతో కోట్లాది మందికి నేటికి ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్థం రవి, పాండు, సుల్తాన్, సురేంద్ర తదితరులు ఉన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై...

**-ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం తెల్కపల్లి మండలంలోని పర్వతపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.


పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# మురుగు కాల్వపై నూతన కల్వర్టును నిర్మించాలి..

**కల్వకుర్తి, జూలై 08 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణం నుంచి ఎల్లికల్ రోడ్డు గుండా పరిసర గ్రామాలకు వెళ్లే రోడ్డుపై మురుగునీరు పారడంతో ప్రయాణీకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కల్వకుర్తి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు దుర్గప్రసాద్, నీరుకంటి రాఘవేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందినదని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గం మరియు ఎమ్మెల్యేకు ఈ మురుగునీరు పారుతున్న దుస్థితి కనిపించడం లేదా అన్నారు. ఇదే రోడ్డుకు కైలాసం గుట్ట వివిధ దేవాలయాలకు నిలయంగా మారి ప్రతి రోజు అనేక మంది మహిళలు, భక్తులు మురుగునీరు దాటుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతూ దేవాలయాలను దర్శించుకుంటున్నారన్నారు. మురుగునీరు ప్రవహిస్తున్న రోడ్డుపై వెంటనే కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరించాలని, లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోడ నరసింహ, పాలకుర్ల రవిగౌడ్, విజయ్, నరేష్‌గౌడ్, శ్రీధర్, రాజేందర్‌రెడ్డి, సంపతి శేఖర్‌రెడ్డి, శివ, లక్ష్మినరసింహ తదితరులు ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

# ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం...

**కల్వకుర్తి,జూలై08 ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన మోత్యానాయక్ రూ.1లక్ష, కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన అలివేలు రూ.29వేలు, శివలీలకు రూ.15వేలు, మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు రూ.36వేలు, తలకొండపల్లి మండలం గ్రామానికి చెందిన రాంపూర్‌కు మంజూరైన జంగయ్యకు రూ.12వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,జులై 08 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో మాస్టర్ ప్రభాస్ తండ్రి చిన్న రంగమ్మకు చికిత్స నిమిత్తం రూ. 60వేలు చెక్కును,లావణ్య భర్త సత్యరెడ్డికి రూ.50వేలు, సరోజమ్మ భర్త అధంకు రూ.30వేలు,మల్లేష్‌తండ్రి బగ్గన్నకు రూ. 18500లు, నర్సప్ప తండ్రి ఎల్లప్పకు రూ. 18 వేలు, లక్ష్మి భర్త తిమ్మప్పకు రూ.1వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఆరోగ్యపరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చుపెట్టిన వాటికి సంబంధిచిన బిల్లులు సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయ కింద నమోదు చేసుకున్న లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసా బేగం, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి దౌలన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, శ్రీరాములు, రాఘవేంద్రరెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఆంజనేయులు, గద్వాల మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

### మహా నేత వైఎస్ఆర్ : డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జూలై8,ప్రభాతవార్త :** ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం లాంటి ఎన్నో అద్భుత పథకాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు, రైతులకు, సామాన్యులకు ఎంతో మేలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. పేదల గుండె చప్పుడు వైఎస్ఆర్ అని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, వైఎస్ పథకాలను అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కా ర్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతారాఘువేందర్‌రాజు, నాయకులు బెనహర్, చంద్రకుమార్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, రాములు యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న జీఎంఆర్, పార్టీ శ్రేణులు

**జడ్చర్లలో..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల న్యూబస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిత్యానందం, అనుప కృష్ణయ్య, ఎర్ర ఆనంద్, యాదయ్య, టౌన్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, లక్ష్మమ్మ, అరవిందమ్మ, అనితబాలు, రాంప్రసాద్,మల్లిఖార్జున్, బాబా, జావీద్,ఖాజా,శివ, వంశీ చారి పాల్గొన్నారు.


జడ్చర్లలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టీడీపీ..

**- పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి**

**అచ్చంపేట,జూలై 08 ప్రభాతవార్త:** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టీడీపీపార్టీని దివంగతముఖ్యమంత్రి తారకరామారావు పార్టీని స్థాపించారని పొలిట్‌బ్యూరోసభ్యులు రావులచంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.శనివారం అచ్చంపేట పట్టణంలో నేరు భవన్‌లో టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ మోపతయ్య అధ్యక్ష తన నిర్వహించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ప్రమాణ స్వీ కారోత్సవానికి రావుల చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగాహజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజల సమస్య లను తెలుసుకుంటూ ప్రజల మధ్యలో ఉంటూ టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.5వేల రైతుబంధు అందించి సబ్సిడీ పథకాలను నిలిపివేసిందన్నారు. రైతుబంధు ఇచ్చి రైతులను దగా చేస్తున్నారన్నారు. టీడీపీ హయంలో కుల వృత్తిల కోసం సబ్సిడీ పథకాలను అందించి వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఏకైక పార్టీ టీడీపీ పార్టీయేనన్నారు. వృద్దాప్య పెన్షన్ అమలు చేసి 300ల పెన్షన్ నుంచి రూ.3700లతో సమానమన్నారు. రైతు సంక్షేమమని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, డ్రిప్‌లు సబ్సిడీ క్రింద అందించడంలో విఫలమయ్యారన్నారు.అంతకు ముందు జిల్లా కమిటీ సభ్యులు ఉమామహేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండల అధ్యక్షులు కాశన్న, పార్లమెంట్ అధ్యక్షులు రాములు, నాయకులు ఐలయ్య,వెంకటరమణ,మల్లేష్, నిరంజన్,ఆంజనేయులు,తిరుపతయ్య, బాబు, జన్యనాయక్, కృష్ణయ్య, అశోక్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పొలిట్‌బ్యూరో సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి

## ఎమ్మెల్సీ చల్లాను కలిసిన మాజీ ఎంపి మంద

**ఇటిక్యాల,జులై 08 ప్రభాతవార్త :** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి మంద శ్రీనాథ్‌లు మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అలంపూర్ నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**కల్వకుర్తి, జులై 08, ప్రభాతవార్త:** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేసిన మహనీయుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చిమ్ముల శ్రీకాంతరెడ్డి,మల్లెపల్లి జగన్,గోపాల్,పుస్తకాల రాహుల్‌తో పాటు ఉన్నారు.



## క్షతగాత్రుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట, జూలై 08 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడిని అదే సమయంలో అటువైపుగా వెళ్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విషయం తెలుసుకొని పరామర్శించి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సంఘటనకు సంబంధించిన విషయాలను తెలుసుకొని చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలిపారు.



## దేవరకద్రలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం

**దేవరకద్ర,జులై 08 ప్రభాతవార్త:** దేవరకద్రలోని 14వ వార్డులో శనివారం అండర్‌డ్రనేజ్ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ కొండ విజయలక్ష్మి పూజ చేసి ఈ పనులను ప్రరంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు అరుణ సత్యనారాయణ, నాయకులు యాదమ్మ,అరవింద్,రవి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థిని అండగా నిలిచిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 08 ప్రభాతవార్త:** తాడూర్ మండలంలోని నాగదేవ్‌పల్లి గ్రామానికి చెందిన పెంటయ్య గత కొన్ని రోజుల క్రి తం దుందుభీ వాగులో ప్రమాదవశాత్తు పడి పెంటయ్య మృతి చెందారు. పెంటయ్య కుమార్తె మానస హైదరాబాద్ లో టీటీసీ చదువుతోంది. మానస చదువులకు ఇబ్బందులు కలుగకుండా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మానవత ధృక్పథంతో రూ.50వేలు ఆర్థిక సహాయం అందించి చేయూతకల్పించారు. మానస విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



## తమిళనాడు రాష్ట్ర చెంగలపట్టు ఎస్పీకి ఘన సన్మానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 08 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్ర చెంగలపట్టు ఎస్పీ వి. వి. సాయి ప్రణీత్‌ను వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి తిరుమల తిరుపతి శ్రీవారి ప్రసాదాలను అందించి పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి, జూలై 8 ప్రభాతవార్త:** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని గద్వాల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల నాయకుడు ఎవరన్నా ఉన్నారంటే మొదటగా గుర్తుకొచ్చేది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు కరెంటు బకాయిలు లక్షల్లో ఉంటే కూడా మాఫీ చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది అన్నారు. పేదల ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి ఎన్నో పేద జీవితాలలో వెలుగు నింపిన నేత వైఎస్ఆర్ అని, విద్య అందరికి అందుబాటులో ఉడాలని అందరు చదువుకోవాలనే ఉద్దేశంతో పేదలకు ఫీజు రియాంబర్స్‌మెంట్ పథకం తెచ్చి ఎన్నో పేద జీవితాలో వెలుగు నింపిన మహానేత అని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి,మాజీ మున్సి పల్ వైస్ ఛైర్మన్‌శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణ్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు,సీనియర్ కౌన్సిలర్ ఇసాక్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు నల్లరెడ్డి, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులుకిఫాయత్, ధరూర్ మండల అధ్యక్షులు శ్రీకాంగ్‌గౌడ్, ఇలియాస్, జాంగీర్, బంగ్లాషఠ, రాము,కౌసర్‌బేగ్, బిసన్న,అతిక్, మైనుద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జూలై8,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మాట్లాడుతూ...అపర భగీరథుడు, రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత, పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన మరణం లేని మహానేత, ఆరోగ్య శ్రీ,104, 108 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం,ఇలా ఎన్నో పథకాల రూపంలో ఆయన ఎప్పటికీ చిరంజీవే...,ఉమ్మడిరాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే అనేక బహుళార్థక ప్రాజెక్టులను నిర్మాణంలోకి తెచ్చాడని, నేటి ప్రభుత్వం అనుసరిస్తున్న పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినవే అని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. వన పర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ..డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతోరాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మంది పేదలు ఉచిత గుండెవైద్యంఅందేలా చొరవ తీసుకున్న మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశ్యంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టి పేద బడుగు బలహీన వర్గాలతో పాటు, దళిత గిరిజన విద్యా ర్థులకు సైతం ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలలో ప్రవేశం లభించేలా చర్యలు తీసుకున్నారన్నారు. లక్షలాది మంది ఇంజనీర్లను, వైద్యులను ఈ సమాజానికి అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మద్ మియా, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు,మాజీ కౌన్సిలర్ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం కృష్ణబాబు, మాజీఉప సర్పంచ్ చీర్ల జనార్దన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రె స్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్,వనపర్తి పట్టణ ఓబీసీ అధ్యక్షులు బొంబాయి మన్యంకొండ, సేవాదళ్ జిల్లా అధ్య క్షులు జానకి రాములు, సేవాదళ్ వెంకటేష్, భాస్కర్, వనపర్తి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లన్న, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, గోపాల్‌పేట రైతు సంఘం అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పానుగల్ మండలఅధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి,విశ్రాంతి ఉద్యోగ సంఘం నాయకులు వీణాచారి,గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి,శ్రీరంగాపూర్



వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానంపేట నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, గంధంలక్ష్మయ్య, ఇంద్ర,నాగన్న, శ్రీను, ద్వారపోగు విజయ్, గోపిసాగర్, రాంజీ నాయక్, తిరుపతయ్య, ఆల్తాపషీర్, ముచడ్ హామీద్ చెన్నారంరాములు, రాంబాబు, చీర్లరాములు,భాషా,యూత్‌కాంగ్రెస్ నాయకులుఆఫీజ్,నాగార్జున నరసింహ, పాషా, సురేష్ సాగర్, కార్తిక్, ద్వారపోగు శివ, ద్వారపోగు శివకుమార్, బషీర్, తైలం సందీప్, అంజి, కుర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, జులై 08 ప్రభాతవార్త:** దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.నరసింహులు, మక్తల్ మండల అధ్యక్షుడు గణేష్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**పెబ్బేరు,జూలై8,ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, నరేందర్, వెంకటరత్నం నాయుడు, నరసింహ నాయుడు, సర్వేస్, హేమంత్ రెడ్డి, వెంకటేష్, సాయిప్రసాద్,రాముడు,అనిల్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి రాక

**కోయిల్‌కొండ,జులై8 ప్రభాతవార్త:** మండలంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి నేడు పర్యటించనున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, ఎంపిపి శశికళ భీంరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల ప్రజా పరిషత్ ప్రహరీగోడ ప్రారంభోత్సవం, మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ, మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం, భూమిపూజ, మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం భూమిపూజ కార్యక్రమాలను చేపట్టిన అనంతరం మండలంలోని అంకిళ్ల గ్రామంలో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొంటారని వారు తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యారంగంలో ఉన్న సమస్యలపై 12న విద్యా సంస్థల బంద్

**వీపనగండ్ల,జూలై8,ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది మాట్లాడుతూ... విద్యారంగంలో చాలా సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వపరంగా ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా వ్యవస్థలో తమ ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులు పెంచుతున్నారని, స్కూల్ యూనిఫామ్స్, స్టడీ మెటీరియల్, పేరుతో ప్రైవేటు విద్యారంగ సంస్థలు దోపిడి చేస్తున్నారని, వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 12వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

## కేంద్రం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు పర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న వై.శేఖర్‌రెడ్డి

**వెల్దండ, జూలై 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు పర్చాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వై.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పంట నష్టం వాటిల్లితే రైతు తీవ్రంగా నష్టపోతున్నారని, ఫసల్ భీమా యోజన ద్వారా ప్రజలకు కొండంత ధైర్యమని,నష్టాల నుంచి రైతులకు తక్కువ ప్రీమియంతో కొత్త భీమా పథకంతో ఎంతో లాభం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రామస్వామి, పెద్దయ్య తదితరులు ఉన్నారు.

## అంకమోని కుంటను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**వెల్దండ, జూలై8 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అంకమోనికుంట తాండను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో జైపాల్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మా, యాదయ్య, బాబు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, పరమేష్, విష్ణు, శ్రీకాంత్, రామస్వామి తదితరులు ఉన్నారు.



మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి అందజేస్తున్న దృశ్యం

## నాకు సీటు ఇవ్వండి..ఎంత డిపాజిట్ కావాలో చెప్పండి

**- కాంగ్రెస్ పార్టీ కోసం గొంతుకోసుకోవడానికైనా సిద్ధం : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్**



మాట్లాడుతున్న ప్రదీప్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై8, ప్రభాతవార్త:** తాను ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ కార్యకర్తగా నిరంతరంగా కృషి చేస్తున్నానని, అయితే టికెట్ విషయంలో తనకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్‌తన ఆవేదనను వ్యక్తం చేశారు.శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంతరావు అధ్యక్షత నిర్వహించిన ఓబీసీ ఐక్య వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. 30ఏండ్లుగా పార్టీకి సేవలందిస్తున్నానని, కేవలం బీసీ అయినందుకే తనకు అసెంబ్లీ టికెట్ ఇవ్వడం లేదని హనుమంతరావు ముందు ఆవేశంతో తన ఊగిపోయారు. హనుమంతరావు కూడా బీసీ అయిన కారణంగానే ముఖ్యమంత్రి కాలేకపోయారని, చాలా మంది పెద్దలు చాలా సందర్భాల్లో చెప్పిన విషయం ఇది అన్నారు. ఇతర పార్టీలకు రమ్మని ఆహ్వానం పలికినా తాము వెళ్లలేదని, కాంగ్రెస్ పార్టీ అన్ని సోనియాగాంధీ అన్నా,రాహుల్ గాంధీ అన్నా అభిమానం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం గొంతు కోసుకోవడానికి అయినా సిద్ధంగా ఉన్నానన్నారు. తనకు ఏం తక్కువుందని సీటు ఇవ్వరని డిపాజిట్ ఎంత కావాలో చెప్పాలని డబ్బులు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీలో బీసీలు ఎలా గెలిచారు..బీఆఎర్ఎస్‌లో బీసీలుఎలా గెలిచారు.. మరి కాంగ్రెస్‌లో ఎందుకు గెలవరని ప్రశ్నించారు.

## 15 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ రద్దు చేయాలి



మాట్లాడుతున్న ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య

**మక్తల్,జులై 8 ప్రభాతవార్త:** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయా లని జరుగుతున్న నిరవధిక రిలే ధర్నాలు ప్రారంభమై శనివారానికి 8వ రోజుకు చేరుకుంది. శనివారం నిరవధిక సమ్మెకు ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎక్లాస్‌పూర్ రైతు మండలి నాయకులు బండారి మల్లేష్ అధ్యక్షత వహించారు. చిత్తనూరు మహిళామండలి నాయకురాలువెంకటేశ్వరమ్మ, ఇర్ఫాన్ పటేల్,ఎక్లాస్‌పూర్ నుండి హనుమంతు, బి.వెంకటయ్య,బి.తిరుపతయ్య, రామచంద్రయ్య, మధు, కురుమూర్తి, కొండయ్య, పర్దీపురం నర్సప్ప, ఉసేన్, విషునవర్ధన్, ఖదీర్, నరెందర్, డి.మహేష్, డి.సాయప్ప, లంకాల ఆశప్ప, లింగమయ్య తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా బండారి లక్ష్మయ్య మాట్లాడుతూ 15మెగావాట్ల థర్మల్‌విద్యుత్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా ఏర్పాటు చేశారన్నారు. ఇది చట్ట వ్యతిరేకం. దీనిని వెంటనే రద్దు చేయాలన్నారు. చిత్తనూరు, జిన్నారం,ఎక్లాస్పూర్ గ్రామాలకు కూతవేటు దూరంలో థర్మల్ విద్యుత్ కోసం 220 క్వింటాళ్ల బొగ్గును మండించడం వల్ల పెద్దఎత్తున దుమ్ము,ధూళి, పొగ,అధిక ఉష్ణోగ్రత వెలువడడంవల్ల ఆ గ్రామాల ప్రజలు అక్కడ నివసించే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇథనాల్ పరిశ్రమకు అనుబంధంగా 30రకాల హాని హారక కెమికల్స్‌ను ఉత్పత్తి చేయడానికి కుట్ర పన్నుతున్నారని దీనిని ఛేదించాల్సిన అవసరం ఉందన్నారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేసే వరకు నిరవధిక రిలే ధర్నాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## కేసీఆర్ పాలనలో ఇంటికో బెల్ట్ షాప్.. వీధికో వైన్ షాప్!?

**- బీజేపీ నాయకులు బి.కృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దిరాజు**



ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

**వనపర్తి,జూలై8,ప్రభాతవార్త:** కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఇంటికో బెల్ట్ షాప్, వీధికో వైన్‌షాప్ లు వెలిశాయని, ప్రజలను తాగుబోతులుగా మార్చివేశారని బీజేపీ నాయకులు బి.కృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దిరాజు లు విమర్శించారు. శనివారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా అంజనగిరి గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జీ అంజి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జీ బి.కృష్ణ మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి, పెన్షన్, కేసీఆర్ కిట్, రైతుబంధు అన్ని కేసీఆర్ ఇస్తున్నారని, అందుకే మనం ఆయనకే ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు గ్రామాలలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆ డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయో ప్రజలు గమనించాలని తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలో మద్యం ద్వారా 10,700 కోట్ల ఆదాయం వస్తే ఇవ్వాలా మద్యం ఆదాయం 45వేల కోట్ల రూపాయలని కేసీఆర్ ఇచ్చే ప్రతి రూపాయి మనదే అనే వాస్తవం ప్రజలు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ద్వారా ఇచ్చే డబ్బులు 2వేల కోట్లని, పెన్షన్‌కి 11వేల కోట్లు, రైతుభీమా కోసం 12వేల కోట్లు ఇలా అన్ని కలిపి ప్రజలకు వచ్చేది 25వేల కోట్ల అని, కానీ తాగుడు ద్వారా జనాల నుండి కేసీఆర్ లాక్కునే డబ్బు 45వేల కోట్ల రూపాయలలో సంక్షేమ పథకాలకు 25వేల కోట్లు పోను మిగతా 20వేల కోట్లు కేసీఆర్ జేబులోకి పోతున్నాయని ఆయన అన్నారు. కేసీఆర్‌కు దమ్ముంటే బెల్ట్ షాపులు,రోడ్ల మీద బ్రాందీ షాపులు బంద్ పెట్టి పాలన సాగించాలని, తెగిబడ్డ పుస్తెల సాక్షిగా ఆడబిడ్డల ఆక్రందనలకు అడ్డుకట్ట వేయాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలను తాగుబోతులుగా మార్చిన కేసీఆర్‌ను ఓడించా లని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు మండలఅధ్యక్షుడు, సర్పంచ్ దేవేందర్, బూత్ కమిటీ అధ్యక్షులు వెంకటేష్,బూత్ కమిటీ సభ్యులు భరత్, వెంకటేష్, అంజి, రాము, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీ కార్యకర్తలకు అండగా భారత రాష్ట్ర సమితి

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం విజయ్**



డిఎం రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి టౌన్,జూలై8,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీఎల్లప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,ప్రైవేటు ఉద్యోగుల సంఘంరాష్ట్ర అధ్యక్షులు గంధంవిజయ్ అన్నారు.శనివారం ఉద్యమకారుడు కీర్తిశేషులు డిఎం రాములు 5వ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణం మెట్టుపల్లి రోడ్డులోని అతని సమాధి వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ..ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తలకు పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులోఅందరినీ కాపాడుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో పాటు సంఘం కూడా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, వనపర్తి వ్యవసాయ మార్కెటింట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి,సాంస్కృతిక విభాగం ఇంచార్జీ దప్పుస్వామి,ప్రైవేటుఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల్ సురేష్, చెన్నయ్య, పానుగంటి రాములు,సోషల్ మీడియా ఇంచార్జీ మోహన్ నాయక్,కుటుంబ సభ్యులు నాగేశయ్య, డీఎంలక్ష్మణ్, చిట్యాల ఉప సర్పంచ్ నరసింహులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై8, ప్రభాతవార్త:** దక్షిణ కొరియా, సింగపూర్ విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌కు బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈమేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బీఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి బాలు ముదిరాజ్, నాయకులు కిషన్ పవార్, మొక్తాల కృష్ణ, తదితర నాయకులు మంత్రికి బొకే అందజేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. మహబూబ్‌నగర్‌ను రాష్ట్రంలోనే కాకుండా దేశ స్థాయిలో ఓ ప్రత్యేకత ఉండేలా కృషి చేస్తున్న మంత్రికి వారు అభినందనలు తెలిపారు. వివిధ దేశాల్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తూ వాటిని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు వాకిటి శ్రీహరి

**మక్తల్,జులై 08 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ గ్రామ పంచాయతీ కార్మికుల సిబ్బంది వేతనాల పెంపు, పర్మినెంట్ చేయాలని నిరవధిక సమ్మె చేయడం జరిగింది. సమ్మెకు సంఘీభావం ప్రకటించిన నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పెరుగుతున్న నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని, సిబ్బందికి వెంటనే 30వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్‌చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని20 సంవత్సరాలైనా పర్మినెంట్ చేయలేదని వెంటనే పర్మినెంట్ చేయాలని, సహజ మరణానికి 5లక్షల రూపాయలు, ప్రమాద మరణానికి 10లక్షల రూపాయలు, జిఓ60 అమలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్దతుగా నిలిచారు.

## ఎమ్మెల్యేకు హోలియదాసరి నాయకుల వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,జులై 08 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని తెలంగాణ హోలియ దాసరి సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. గద్వాలలో హోలి దాసరి సంఘ సభ్యులకు కమిటి హాల్ మంజూరు చేయించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో కూడా హోలియ దాసరి (ఎస్సీ) కులానికి ఇంత వరకు ఒకరు కూడా అవకాశం రాలేదని త్వరలో దళితబంధు పథకంలో మాకు కూడా అవకాశం కల్పించాలని కోరారు.హోలియ దాసరి కుల సర్టిఫికెట్ రెవెన్యూ డివిజన్ అధికారుల నుండి తహసిల్దార్ నుంచి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్లునాగిరెడ్డి,నరహరి, శ్రీనివాసులు,శ్రీను, నరహరిగౌడ్, గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, శ్రీనివాస్‌రెడ్డి, పరశురాముడు, రాజు, హోలియ దాసరి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు హోలియ దాసరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా యజ్ఞేశ్వర్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ఉట్కూర్, జులై08 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల అనుసారంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, మాజీ పిసిసి అధికార ప్రతినిధి రాజులరెడ్డి నారా యణపేట జిల్లా అధ్యక్షుడు వాకిట శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరి సమక్షంలో ఉట్కూర్ మండల కేంద్రానికి చెందిన యజ్ఞేశ్వర్‌రెడ్డిని మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండోసారి నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు బాధ్యతగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అందరిని కలుపుకుని పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మాజీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు



**ఉట్కూర్,జులై 08 ప్రభాతవార్త:** ఉట్కూర్ గ్రామానికి చెందిన సి.మోహన్‌రెడ్డి దంతనపల్లి శివారులో పొలం పనుల నిమిత్తం వెళ్తుండగా అప్పుడేజన్మించిన జింక పిల్లను చూడగా తల్లి ఎక్కడ కనిపించకపోవడంతో జింక పిల్లని అక్కునే చేర్చుకుని రక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఫారెస్టుఅధికారులకుసమాచారంఇవ్వగాజింకపిల్లనుఅధికారులకు అప్పజెప్పారు.

## అంతర్ జిల్లా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు 8 మంది విద్యార్థినిలు ఎంపిక

**గద్వాల ప్రతినిధి,జులై 8 ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిజామాబాద్ పట్టణంలో జరిగే సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు 8మంది ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అమ్మాయిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు, వ్యాయామ ఉపాధ్యాయులు హైమావతి,స్రవంతిలు తెలిపారు.విద్యార్థినిలు శనివారం నిజామాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలకు అభినందనలు తెలిపారు.

## అయ్యవారిపల్లి గ్రామ యువకుడికి డాక్టరేట్

**పెబ్బేరు,జూలై8,ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ రామతులసమ్మ దంపతుల కుమారుడు అయిన తూముకుంట ప్రవీణ్ కుమార్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ నుండి మల్టీ మోడల్ అంశం ఆధారిత సెంటిమెంట్ విశ్లేషణ అనే అంశంపై పరిశోధన పత్రం ప్రొఫెసర్ విష్ణువర్ధన్, ప్రిన్సిపాల్, జేఎన్‌టీయుహెచ్, సహకారంతో డాక్టరేట్ పొందడంతో పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి యాపర్ల గాండ్ల శంకరయ్య మనవడు అవడంతో వివిధ వర్గాల నుండి అభినందనలు తెలిపారు.

## గొడ్డళ్లు, కర్రలతో దాడులు చేసుకున్న అన్నదమ్ములు

**వీపనగండ్ల, జూలై8, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం అన్నదమ్ముల కుమారులు పొలం పంచాయతీలో గొడ్డళ్లు, కర్రలతో రెండు వర్గాలు దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇరువురికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం బొక్క బాలస్వామి కుమారులు పెద్ద రాముడు, రామకృష్ణ, వసంత రాములు కుమారులు ఎల్లస్వామి, రాజశేఖర్, నరసింహ కుమారులు రామకృష్ణ, వెంకటరాములు, పెద్ద రాముడులు పొలం దగ్గర గొడవపడ్డారు. కర్రలు గొడ్డలితో దాడులు చేసుకుని గాయాల పాలయ్యారు. ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా వసంత రాముడు వచ్చి రాయితో నరసింహ కుమారుడిపై దాడి చేశారు. గొడవలు మళ్లీ ప్రారంభం కావడంతో పోలీసులు ఆసుపత్రి సమీపానికి చేరుకుని ఇరువర్గాలను లాఠీ ఛార్జీ చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు.


దాడిలో గాయపడిన బాధితులు

## జనంలోనే ఉంటా - జనంతోనే నడుస్తా

### - ఎంపీపీ మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, జూలై8, ప్రభాతవార్త:** ప్రజల ప్రేమ, ఆప్యాయత నన్ను ముందుకు నడిపిస్తుందని, నమ్ము కున్న కార్యకర్తలు, అభిమానులను మర్చి పోనని, వారిని గుండెల్లో పెట్టు కుని చూసుకుంటానని ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. జనంలోనే ఉంటానని, జనంతోనే నడుస్తానని ప్రజలే నా బలం, బలగం అని ఆయన అన్నారు. శనివారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో నెల్లి గోపి అనే యువ కుడు ఇటీవలరోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది మోజర్లకు చేరుకోవడంతో మేఘారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వనపర్తి నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఏ మండలానికి ఎలాంటి పనులు అవసరంఉన్నాయో గ్రామాల వారీగా ఇప్ప టికే గుర్తించడం జరిగిందని రాబోయే కాలంలో వనపర్తి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టసుఖాలే పరమా వధిగా భావించి ముందుకు సాగుతానని ఆయన ప్రజలకు విన్నవించారు. ఆత్మాభిమానం చంపుకుని అధికార బీఆర్ ఎస్ పార్టీలో ఉండలేకే బయటికి వచ్చి కాంగ్రెస్ జెండాను భుజాన ఎత్తు కోవడం జరిగిందనితనతో పాటు వెంట నడుస్తున్న సర్పంచులు, ఎంపీటీ సీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు నన్ను వెనకుండి నడిస్తు మద్ధతు ఇస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునాకృతజ్ఞతలుతెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో పేదలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తనదృష్టిలో ఉన్నాయని తెలిపారు. మరింతగా ముందుకు నడిపించేందుకు ప్రజలు తనకు సహకరించి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి మేఘారెడ్డి రూ.25వేల ఆర్థిక సాయం

**పెద్దమందడి, జూలై8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోజర్ల గ్రామానికి చెందిన నెల్లి గోపి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి హైదరాబా ద్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి రూ.4 లక్షలు ఖర్చు కావడంతో పేదరికంలో ఉన్న నెల్లి గోపి కుటుంబ ఆర్థిక పరిస్థితులను వనపర్తి జిల్లా నాయకులు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి మోజర్ల టీఎంఆర్ యువసేన నాయకులు తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన మేఘారెడ్డి మోజర్ల గ్రామానికి వెళ్లి బాధితుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మేఘారెడ్డి వెంట మోజర్ల మాజీ సర్పంచ్ తెలుగు నాగరాజు, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, టీఎంఆర్‌యువసేననాయకులు కొత్తకాపురామకృష్ణారెడ్డి ఉన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

## న్యాయం కోసం పోరాటం

**గద్వాల ప్రతినిధి, జూలై 08 ప్రభాతవార్త:** బిసి గురుకుల హాస్టల్ విద్యార్థుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన సంధ్యా రాణి అనే విద్యార్థిని తల్లిదండ్రులు తమ బిడ్డకు జరిగిన అన్యాయం ఏ బిడ్డకు జరగకూడదని ఆందోళన చేస్తున్నారు. కేసు పెట్టడానికి స్థానిక గద్వాల పోలీస్ స్టేషన్‌కు వెళితే మీ అమ్మాయి అయిజలో చనిపోయింది అయిజ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినస్థానిక సబ్‌ఇన్స్‌పెక్టర్, అధికారుల అండదండలతో తప్పించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారనితమకుమద్దతు తెలపాలని ప్రజాసంఘాల స్థానిక నాయకులు, విద్యార్థి సంఘాల ప్రజల మద్దతు కోరారు.


తమకు న్యాయం చేయాలని కోరుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు

జిరాక్స్, మీసేవ రశీదు, పాత సదరం సర్టిఫికెట్‌తో పాటు పాస్ ఫోటోలు, ఎక్స్‌రే, మెడికల్ రిపోర్టులు తీసుకుని రావాలని, తప్పకుండా మాస్కులు ధరించి సదరం క్యాంపుకు రావాలని ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదీన సోమవారం సాయంత్రం 4 గంటలకు మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ అందుబాటులోకి రానున్నదని ఆయన పేర్కొన్నారు.

## నేటి నుంచి ప్రజాహిత పాదయాత్ర

### - ప్రజా సమస్యల పరిష్కారానికే : జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 8, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఆదివారం నుంచి ప్రజాహిత పాదయాత్ర ప్రారంభించినట్లు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజవవర్గం రాజాపూర్ మండలం ఫతేపూర్ మైసమ్మ ఆలయం నుంచి ఉదయం 9.30గంటలకు పాదయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాకర్లపహాడ్ గేట్ మీదుగా, కాకర్లపహాడ్ గేట్, సిద్ధోటం, కారుకొండ మీదుగా పాదయాత్ర సాగనున్నట్లు వెల్లడించారు. ప్రతి పల్లె, ప్రతివార్డు, ప్రతి తండాలో పర్యటిస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను ఇబ్బందులను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## పేదల ఆరోగ్యానికి సర్కార్ భరోసా

### - ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై8, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సర్కార్ భరోసానిస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఏదైనా అనారోగ్యం పాలై చికిత్స కోసం దవాఖానలో చేరితే వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందించి ప్రాణాలు కాపాడుతున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భూత్పూర్ రోడ్డులోని మంత్రి నివాసంలో శనివారం 36 మంది బాధితులకు రూ.1920 లక్షల విలువ చేసే సీఎంసహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

**బీజేవైఎం కార్యదర్శి బీఆర్ఎస్‌లో చేరిక:** మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాయికుమార్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సాయికుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరిగిన అభివృద్ధి, తొమ్మిదేండ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. గతానికి ఇప్పటికి మహబూబ్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందని తొమ్మిందేండ్లలో రూపురేఖలు మారాయన్నారు.



# కేజీబీవీ విద్యార్థినిలకు నాణ్యమైన వసతులు కల్పించాలి

### - బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్

**వనపర్తి టౌన్, జూలై8, ప్రభాతవార్త:** కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థినిలకు నాణ్యమైన వసతులు కల్పించాలని బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ డిమాండ్ చేశారు. అమరచింత మండలం పామిరెడ్డి పల్లి కస్తూర్బా పాఠశాలలో నాసిరకం వంట సరుకులు, శుద్ధి చేయని నీరు ఉపయోగించి తయారు చేసిన భోజనాన్ని తిని సుమారు 40 మందికి పైగా విద్యార్థినిలకు అస్వస్థతకు గురయ్యారని ఆయన తెలిపారు. శనివారం జిల్లా ఆసుపత్రిలో విద్యార్థినిలకు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కోటి బాధలు ప్రజలు భరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేజీబీవీ పాఠశాల ఊరికి దూరంగా ఉన్నా సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఆటో డ్రైవర్లు ప్రయాణానికి రావడం లేదని, గడువు తేదీ దాటిన సరుకులు వాడడం వల్ల కుళ్లిన కోడిగుడ్లను వాడడంవల్ల ఫుడ్ ఫాయిజన్ అయిందని, వంట గదిలో వంట సరుకులు చెల్లా చెదురుగా బయట పడేసి పోవడం వల్ల ఎలుకలు , విష పురుగులు ముట్టి విషపూరితం అయిన సరుకులను నిర్లక్ష్యంగా అదే సరుకులను వంటకు వాడడం వల్ల ఆహారం విషపూరితం అయిందని ఆయన వాపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని, ఇప్పటికైనా గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వ విద్యారంగంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచి నాణ్యమైన సరుకులతో నాణ్యమైన ఆహారాన్ని అందించి, మంచి ప్రమాణాలతో కూడిన విద్యను అందించి తెలంగాణ ప్రభుత్వం చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దం మహేష్, వనపర్తి మండల అధ్యక్షుడు దండు రాజు, తదితరులు ఉన్నారు.


ఆసుపత్రిలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్ నాగనమోని చెన్నరాములు ముదిరాజ్

## ఏళ్లనాటి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మహ్మదాబాద్, జూలై 08 ప్రభాతవార్త:** అడవి భూములను రక్షించాల్సిన అధికారులు ఫారెస్టు భూమి అక్రమ కబ్జాకు గురవుతున్న మాకేమీ పట్టింపు లేదన్న విధంగా వ్యవహరిస్తుండడంతో అడవిలో ఉన్న ఏండ్లనాటి చెట్లను నరికి ఫారెస్టు భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్న ఘటన పూర్తి వివరాల్లోకి వెళితే మహ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామంలోని సర్వే నంబర్ 70 ప్రభుత్వ భూమి అటవిభూమి ఉండడంతో అప్పట్లో కొందరు రెవెన్యూ అధికారులు కొందరు రాజకీయ నాయకుల అండతో అసైన్మెంట్ కమిటీలలో కొందరికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. కాని ప్రభుత్వం ఎవరికి కూడా భూమి సర్వే చేయించి పొజిషన్ చూపించలేదు. కొందరు వ్యక్తులు రాజకీయ నాయకులు అండ చూసుకుని పట్టా చేసుకున్న భూమిని వదలి ఫారెస్టు భూమిలో చాలా సంవత్సరాలుగా పెరుగుతున్న చెట్లు నరికి కబ్జా పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కాని వాస్తవంగా కబ్జాకు ప్రయత్నిస్తున్న వ్యక్తులకు ఎలాంటి పట్టాలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాజాగా అడవి భూమిలో ఉన్న ఏండ్లనాటి చెట్లను కొట్టి నిప్పు పెట్టారు. రాత్రికి రాత్రే దాదాపు ఐదారు ఎకరాల భూమిలో చెట్లను నరికి వేస్తూ కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఫారెస్టు భూమిని కాజేస్తున్నారని ఏండ్ల నాటి చెట్లు నరికి వేస్తుండడం తెలిసిన గ్రామస్తులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి వెళ్లిన ఫారెస్టు అధికారులు కొందరు రైతులు శనివారం చెట్లు నరికిన స్థలానికి వెళ్లి మాకు కూడా పట్టాలు ఉన్నాయి మాకు కూడా భూమి ఇవ్వండి అంటూ ఫారెస్టు అధికారులను ప్రశ్నించారు. గతంలో చెట్టు కొట్టినప్పుడు చెప్పామని కొన్ని రోజులు ఆగి మళ్లీ ఇప్పుడు వినకుండా మళ్లీ చెట్లుకొట్టడం జరుగుతుందని చెట్లు కొట్టి కబ్జా చేస్తున్న ఫారెస్టు భూమి సుమారు 6 ఎకరాలు మా ఫారెస్టుకు సంబంధించినదే అని చెట్లను నరికి ఫారెస్టు భూమి జోలికి వచ్చిన వారిపై చర్యలు ఉంటాయని మా ఫారెస్టు భూమి మీకు పట్టా ఎలా ఉంటుంది మా ఫారెస్టు భూమిపై మీకు పట్టా ఎలా ఉంటుంది పట్టా ఎక్కడ చేసుకుని ఎక్కడ చెట్లు కొడుతున్నావ్ అంటూ ప్రశ్నించడంతో రైతు ఫారెస్టు అధికారులపై దురుసుగా మాట్లాడడంతో చేసేదేమిలేక ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పి వెళ్లారు.

ఈ విషయంపై మహ్మదాబాద్ ఫారెస్టు రేంజర్‌ని వివరణ కోరుగా ఫారెస్టు భూములు ఎవరైనా చెట్లు నరికిన కబ్జాకు ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే గాదిర్యాల్ గ్రామంలో కబ్జాకు గురవుతున్న భూమిని చూసి విచారణ చేపట్టి చెట్లు నరికివేసి కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని చెప్పారు.


కబ్జాకు గురవుతున్న భూమిని పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

### వైఎస్సార్‌కు నివాళులర్పించిన ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ సంపత్‌కుమార్


వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్, జులై 08 ప్రభాతవార్త:** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని గద్వాల కేంద్రంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ పేదలకు ఎలా మేలు చేయాలనే విషయం మీద చర్చించుకుంటూ జీవనం కొనసాగించిన నేత ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు కరెంటు బకాయిలు లక్షల్లో ఉంటే కూడా మాఫీ చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకం తెచ్చి ఎన్నో పేద జీవితాలలో వెలుగు నింపిన నేత వైఎస్ఆర్ అని విద్య అందరికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో దూరదృష్టితో ఎన్నో ప్రాజెక్టులను కట్టి జలప్రదాత అని ప్రజలచేత పిలిపించుకున్న నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మానవపాడు అధ్యక్షుడు జగన్మోహన్‌నాయుడు, ఉండవెల్లి మండల అధ్యక్షుడుగోపాల్, అలంపూర్ అధ్యక్షుడు రాము, అయిజ మండల అధ్యక్షుడుజయన్న, తాలూకా యూత్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులు శిక్షనుంచి తప్పించుకోవద్దు

### ● మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కె.నరసింహా



మాట్లాడుతున్న ఎస్పీ నరసింహా, హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 8 ప్రభాతవార్త:** నేరస్తులకు శిక్షలు పడేందుకు కోర్టు డ్యూటీ పోలీసు అధికారులు కృషి చేయాలని కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని నేరస్తులు శిక్షల నుండి తప్పించుకోకూడదని అన్నారు. అలాగే కోర్టు, వారెంట్స్, సమన్స్, ఎంసిఎస్ వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బిడబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీస్ సిబ్బంది శ్రమించాలని, ఇందు కోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంత వరకు నిందితులనేరాలనునిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టులో ఎఫ్ఐఆర్‌లను సరైన సమయంలో అందించాలని కేసులో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టులో డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడుసంబంధిత స్టేషన్‌హౌస్‌ఆఫీసర్‌కు తెలియజేయాలని, కోర్టు క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సిసిటిఎన్ఎస్‌లో (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టులో ట్రయల్ జరిగిన కేసులుఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా ఉంటుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పని చేయాలని సూచించారు. అదనపుఎస్పీ రాములు, డీఎస్పీ వెంకట రమణరెడ్డి, ఎస్పీ సిసిరామ్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ బషీర్, డబ్ల్యుఎస్ఐ వరలక్ష్మి, కోర్టు లైజనింగ్‌ఆఫీసర్స్, కోర్టుకానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం



**గద్వాల ప్రతినిధి, జులై 08 ప్రభాతవార్త:** డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి తన కార్యాలయంలో శనివారం పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హిచారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ల వారిగా ఫంక్షనల్ వర్టికల్ పెర్ఫార్మెన్స్‌ను పరిశీలించారు. ఓల్‌యుఐ, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్‌బిడబ్ల్యు ఎస్, కంప్లేన్స్ రిపోర్ట్స్, సిసిటిఎన్ఎస్ వర్క్‌పైరివ్యూ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా గుర్తిం చిన బ్లాక్ స్పాట్స్‌లలో చేపట్టాల్సిన చర్యలపై రివ్యూ చేసి సూచనలు చేశారు. కేసులు ఎస్టీ, ఎస్సీ కేసులు కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వ హించారు. నమోదైన కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకో వాల్సిన సమీక్ష నిర్వహించడం జరిగింది. సమీక్షాసమావేశంలో గద్వాల సిఐశ్రీనివాస్, శాంతినగర్ సిఐ శివకుమార్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మాగనూరు, జులై 08 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్ల మూడవరోజు సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ వర్కర్లు అందరిని పర్మినెంట్ చేయాలని వయసు మీద పడిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి, కారోబార్ బిల్ కలెక్టర్ ఎలక్ట్రిషన్లు, ట్రాక్టర్ డ్రైవర్ అందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్‌కు ఆంజనేయులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటప్ప, రాకేష్, నరసింహ, ఆశప్ప, మారెప్ప, లక్ష్మప్ప, కొండన్న, వడ్వాట్ మారెప్ప, శివప్ప, 30 మంది గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలి

**ఉండవల్లి, జులై 08 ప్రభాతవార్త:** మండలంలోని అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఐ (యం)పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉండవల్లి మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకుడుకాశపోగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారిన పేదల బ్రతుకులు మాత్రంమారడం లేదని గతతొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి కుటంబాలతో ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్న ప్రభుత్వంఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూంఅన్న నినాదం నిల్పుకోలేక పోయిందని దీనివల్ల ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపు రాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని బస్ యాత్ర లో డిమాండ్ చేయడంతో ప్రభుత్వం స్పందించినవిషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే అర్హులను గుర్తించి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వంఐదులక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జికె ఈదన్న మాట్లాడుతూ మండలంలోని సిపిఐ(ఎం) పార్టీశాఖ నూతన సభ్యులను తీసుకోవడం అయిందని శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించే కార్యక్రమంత్వరలోనే తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు గద్దంవెంకట్‌రాముడు, సుంకన్న, బి. శ్రీను జి. శ్రీనివాసులు, ఆంజనేయులు, శేఖర్, సురేష్, నాగరాజు, ఆటో నరసింహ పాల్గొన్నారు.

## ఇంటింటి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలపై అవగాహన

**వనపర్తి టౌన్, జూలై8, ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు తిరుమల కాలనీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ వార్డు కౌన్సిలర్ కంచరవి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జీ అరుణ్ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు సత్యం సాగర్, బండారుకృష్ణ, పాకనాటి కృష్ణ, నంది మల్ల శ్యాం, గోపాల్ యాదవ్, శరవంద, రహీం, పరంజ్యోతి, వార్డు నాయకులు బొలమోని అంజి, గోకం బాలరాజు, రాములు, అంజి, కార్తీక్, అంజినాయక్, జనార్ధన్‌నాయక్, భాస్కర్ నాయక్, ప్రశాంత్, కిషోర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ వార్డులలో పర్యటించి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, కంచరవి, పాకనాటి కృష్ణ, గోపాల్ యాదవ్, ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, గంధం శరవంద, స్టార్ రహీం, నందిమల్ల శ్యామ్, సునీల్ వాల్మీకి, భాగ్యరాజ్, డేనియల్, ఏకే పాషా, ఆరిఫ్, జోయబ్ , సూర్యవంశం గిరి, చీర్ల కేశవులు, హెచ్‌ఎన్ కుమార్, శ్రీనివాసులు, వినోద్ కుమార్, లోకాజీరావు, జీవీ ప్రశాంత్, పుష్పక్ యాదవ్, గొర్ల రామచంద్రయ్య, పసుపులచంద్రయ్య, వజ్రాల రమేష్, యుగంధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలి

**గద్వాల ప్రతినిధి, జులై 08 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెచేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లకు మద్దతు గద్వాల మండల కేంద్రంలో శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం శిబిరాన్ని సందర్శించి ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీ వర్కర్లకు 19500 వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద భీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారికి ఆదివారం, జాతీయ సెలవులుఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్మెంట్ అయ్యాక ఐదులక్షలు ఇవ్వాలని వారన్నారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు వర్కర్లే ఉండరని చెప్పిన కెసిఆర్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వర్కర్లను మల్టీ పర్పస్ విధానం పేరుతో తీసివేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతన జీవులను కూడా అమలు చేసే పరిస్థితుల్లో ఈ బంగారు తెలంగాణ ప్రభుత్వం లేదని వారన్నారు. గత రెండు నెలలుగా హైదరాబాద్ లేబర్ కమిషనర్ నుండి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చినప్పటికి పట్టించుకునే పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం కార్మికుల పట్ల దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా వ్యవహరిస్తుందని తెలిపారు. తక్షణమే గ్రామ పంచాయతీ వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీమపల్లి గోవిందు, రాఘవేంద్ర, హనుమంతు, కురుమన్న, శాంతిరాజు, తిమ్మప్ప, వీరేష్, రంగన్న, నరసింహ, ప్రభాకర్, దావీదు, ప్రభాస్, గణేష్, సోలోమోను పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆశయాలకై పనిచేద్దాం

**చిన్నచింతకుంట, జులై08 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆరోగ్యశ్రీ ప్రధాత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసం పని చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె మహేందర్ కోరారు. శనివారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మం డల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అక్కడి నుండి నేరుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు, నియో జకవర్గ ఇంఛార్జి మందడి సరోజిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌జయంతిని నిర్వహించడంజరిగిందని ఆయన తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలగుండెల్లో చెరగని ముద్రవేసుకున్న మహనీయుడు వైఎస్ఆర్ అని ఆయన కొనియాడారు. అంతకు ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌తెలంగాణపార్టీ నాయకులువడ్డెకృష్ణయ్య, లక్ష్మణ్, ఖాజా పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

### కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్



**అలంపూర్, జులై 08 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ పాలన ఎండగట్టడానికి కాంగ్రెస్ పార్టీ వేదికగా మారుతుందని ప్రజల్లో విశ్వాసం పెరిగింది. రాష్ట్రంలో, ప్రతి మండల, గ్రామ ప్రజల్లో చైతన్యం మొదలైంది. యువత భవిష్యత్తు మారాలన్నా ఉద్యోగ అవకాశాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సాధ్యమవుతుందని విశ్వసించారు. శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో యువకులు, గ్రామస్తులు కండువాలు వేసికాంగ్రెస్ పార్టీలోకి ఏఐసిసి కార్యదర్శి డా. ఎస్ఎ సంపత్‌కుమార్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో పాటు కిసాన్‌సెల్ అధ్యక్షుడు కొంకల నాగరాజు, జిల్లా కార్యదర్శి శంకర్ నాయుడు, రాజోలి మండల కాంగ్రెస్ నాయకులు పచ్చర్ల కుమార్, రామాంజనేయులు, మద్దిలేటి, రంగస్వామి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట


సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారునికి అందజేస్తున్న సర్పంచ్, డైరెక్టర్

**లింగాల, జులై08 ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజుగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన చింత రాములుకు మంజూరైన రూ. 48 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు కొత్తకుంటపల్లి గ్రామంలో లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల అభ్యున్నతి అభివృద్ధి సంక్షేమంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కురుమయ్య, హేమాద్రి, నసీర్ పాష, లక్ష్మిరాజు, సుల్తాన్‌పాష, శంకరయ్య, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## సిసికుంట నూతన ఎస్సైగా ఆర్.శేఖర్



**చిన్నచింతకుంట, జులై 08 ప్రభాతవార్త:** చిన్నచింతకుంట నూతన ఎస్సైగా ఆర్.శేఖర్ శనివారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈయన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై సిసికుంట మండల ఎస్సైగా విధులు నిర్వహించిన వి.మోహన్‌బాబు జిల్లా కేంద్రంలోని విఆర్‌ఓకు బదిలీపై వెళ్లారు. ఈయన నుండి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన ఎస్సై ఆర్.శేఖర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.